జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 24 డిసెంబర్ 2025
www.prajajyothinews.com

# భారత్ క్లీన్ ఎనర్జీ మార్పును వేగవంతం చేసే వ్యూహాత్మక భాగస్వామ్యం



శేరిలింగంపల్లి,డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి): ట్రూజన్ సోలార్ అనే బ్రాండ్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సన్‌టెక్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రముఖ క్రికెటర్, ప్రపంచ క్రీడా దిగ్గజం, దాత శ్రీ సచిన్ టెండూల్కర్ తో వ్యూహాత్మక పెట్టుబడి దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని ఇవాళ ప్రకటించింది. ఈ కీలక భాగస్వామ్యం, ట్రూజన్ సోలార్ అభివృద్ధి ప్రయాణంలో ఒక 4లో..



## రెండేళ్లు నిద్రపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం

# ఇప్పుడు చాప పిల్లల పేరుతో డ్రామా

**- రావిర్యాల చెరువు వద్ద నిర్వహించిన చాప పిల్లల పంపిణీ చేసిన**

**- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



మహేశ్వరం,డిసెంబర్ 23,(ప్రజా జ్యోతి) రెండేళ్లు నిద్రపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చాప పిల్లల పేరుతో డ్రామా చేస్తున్నారని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న తుక్కుగూడ రావిర్యాల చెరువు వద్ద నిర్వహించిన చాప పిల్లల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెరువులో మూడు లక్షల చేప పిల్లలను స్వయంగా నీటిలో వదిలారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు."ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయ్యాయి. అయినా చెరువులపై ఆధారపడి జీవించే ముదిరాజులు, మత్స్యకార కుటుంబాల పరిస్థితి ఈ ప్రభుత్వానికి కనిపించలేదా? చిరు వ్యాపారులు, కులవృత్తులపై ఆధారపడి జీవించే వర్గాలను పూర్తిగా విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడిప్పుడే చాప పిల్లల పంపిణీ పేరుతో ప్రజలను మభ్యపెట్టే వివరాలు5లో..

## కుల మతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడంలో

# ఎల్లప్పుడూ ముందుంటా

**- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) : క్రిస్టియన్ ప్రజలకు ఎవరైనా ఎలాంటి ఆపద ఉన్న అండగా ఉంటానని పార్టీలకు అతీతంగా వారికి కావలసిన సేవలు అందించడంలో ముందుంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు కూకట్ పల్లి నియోజకవర్గం లో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కూకట్ పల్లి శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్లో నియోజకవర్గంలోని క్రిస్టియన్ మహిళలు పాస్టర్లతో కలిపి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్టియన్ మతస్థులకు బట్టలను పంపిణీ చేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్రిస్మస్ వేడుకలను తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ సందర్భంగా 3లో..

## బస్తీ పర్యటనలో కాలనీ సమస్యలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**- బస్తి పర్యటనలో ఎమ్మెల్యే శ్రీ గణేష్**

**- కాలనీ, బస్తీ వాసులతో సమావేశమై**

వివరాలు 6లో..



## అన్నమయ్య పదార్చన తందనాన స్వరార్చన

వివరాలు2లో..





## మతసామరస్యంతోనే సమాజ ప్రగతి

**- జిల్లా పోలీస్ కార్యాలయం క్రిస్మస్ వేడుకలో**

**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

వివరాలు11లో..

# భారతదేశంలో శాంతి విద్య వైద్య సమాజ సేవ సేవలో క్రైస్తవ మతం ముందుంది కాంగ్రెస్ నాయకులు

## రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు గూడ ఐలయ్య గౌడ్

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 23(ప్రజ జ్యోతి)** జగద్గిరిగుట్ట వెంకటరామిరెడ్డి నగర్ క్రైస్ట్ చర్చి ఆధ్వర్యంలో చర్చి అధ్యక్షులు డాక్టర్ భూదాల అమర్ బాబు అధ్యక్షతన క్రైస్ట్ చర్చి మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఓబిసి జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే శాంతి విద్య వైద్య సమాజ సేవ చేస్తూ మానవత్వాన్ని చాటి చెప్పిన ప్రభు ఏసుక్రీస్తు జన్మదినం గొప్పదని డిసెంబర్ నెల కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదినం తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వం ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ఏర్పడింది డిసెంబర్ నెలలో క్రీస్తు జన్మం డిసెంబర్ లోనే అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో పెరిగిపోతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా నిలబడి సర్వ మతాల సంక్షేమాన్ని కాపాడేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు చర్చి పాస్టర్ రెవరెండ్ జయకుమార్ క్రైస్ట్ చర్చి కమిటీ సభ్యులు అమర జ్యోతి ప్రధాన కార్యదర్శి 'న్ ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్' ఇస్రాయిల్ కోశాధికారి'




రూబెల్ గ్లోరీ సిస్టర్ హేబా సిస్టర్ చంద్రకళ విక్టోరి తదితరులు పాల్గొని పాస్టర్ రేవరెండ్ జయకుమార్ ప్రార్థన చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు

# డివిజన్ లో పార్క్ ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం:

### - శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోని సురభి కాలనీలో పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం అధికారులతో పర్యటించి పార్క్??లోని సమస్యలను స్వయంగా వాకర్స్??ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పార్క్??లోకి వాకింగ్‌కు వచ్చేవారికి ఇబ్బందులు తలేత్తకుండా వాకింగ్ ట్రాక్‌ను సక్రమంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అదే విధంగా సందర్శకుల కోసం పార్క్?? చుట్టుపక్కల మొక్కలు,ఫుట్‌పాత్‌లపై బెంచీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే తరాలకు పచ్చదనాన్ని ఇవ్వడానికి తమవంతు బాధ్యతగా స్థానికులందరూ పార్కులను సంరక్షించుకోవాలని కార్పొరేటర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బయోడైవర్సిటీ మేనేజర్ విక్రమ్ చంద్ర, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, సురభి కాలనీవాసుల సంక్షేమ సంఘ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సందయ్య నగర్ కాలనీ అధ్యక్షులు బస్వరాజ్, బసవయ్య,కోదండరాం,సెక్రటరీ భాను, వైస్ ప్రెసిడెంట్ జయకృష్ణ, జాయింట్ సెక్రటరీ జితేందర్ రెడ్డి,సలహాదారులు చంద్రశేఖర్, య్,దుర్గాప్రసాద్,శేఖర్,రమణ కుమార్, భాస్కర్,మహిళా నాయకురాళ్లు భాగ్యలక్ష్మి, కుమారి, కళ్యాణి ,సుధారాణి,లక్ష్మి, జయ, యామిని,కవిత,వాణి,యూబీడీ సూపెర్వైసర్ గోపాల్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నమయ్య పదార్చన తందనాన స్వరార్చన

### - ఘనంగా అంతర్జాతీయ సంగీత పోటీల గ్రాండ్ ఫైనల్స్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** పదకవితా పితామహుడి సంకీర్తనలు నేటి తరం గళంలో నవ రాగాలై ప్రతిధ్వనించాయి. భక్తి భావం పరిమళించిన వేదికపై తందనాన – అన్నమాచార్య అంతర్జాతీయ సంగీత పోటీలు 2025' గ్రాండ్ ఫైనల్స్ అంగరంగ వైభవంగా సాగాయి. హైటెక్స్ సమీపంలోని అన్నమాచార్య భావన వాహిని (ఏబీవీ) ప్రాంగణం ఒక దివ్య క్షేత్రాన్ని తలపించి ంది. పద్మశ్రీ డాక్టర్ శోభారాజు ఆశయం ప్రతి స్వరంలోనూ ప్రతిబింబించింది. చిన్న జీయర్ స్వామి దివ్య ఆశీస్సులతో సినీ సంగీత దిగ్గజాల సమక్షంలో ఘనంగా ఈ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి పూజ్య చిన్న జీయర్ స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. న్యాయనిర్ణేతలుగా సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల, సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్, నేపథ్య గాయకులు సునీత ఉపద్రష్ట, గాయత్రి ఉన్నారు.అన్నమాచార్య భావన వాహిని వ్యవస్థాపకులు, అధ్యక్షులు పద్మశ్రీ డాక్టర్ శోభారాజు తాళ్లపాక అన్నమాచార్య దివ్య సంకీర్తనలను ప్రపంచవ్యాప్తం చేయాలన్న ఆమె జీవిత లక్ష్యంలో భాగంగా సాగింది.ఈ కార్యక్రమానికి 500కు పైగా సంగీత ప్రియులు హాజరయ్యారు. గ్రాండ్ ఫైనల్స్‌లో వివిధ విభాగాలలో విజేతలు.. సబ్ జూనియర్ (6 సంవత్సరాల లోపు) విభాగంలో భట్టిప్రోలు మేఘన,తందనాన 2025'కు ప్రపంచవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. వివిధ దేశాలు, వివిధ వయస్సుల వారు పాల్గొనడంతో 700కు పైగా ఆడిషన్లు విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శ్రేయస్ మీడియా ఈవెంట్ పార్ట్‌నర్‌గా, ఈవెంట్ నీడ్జ్ టెక్నాలజీ పార్ట్‌నర్‌గా వ్యవహరించాయి.ఈ పోటీని విజయవంతంగా నిర్వహిం చడంలో కీలక పాత్ర పోషించాయి. తెలుగు టైమ్స్ ఎడిటర్,సీఈఓ వెంకట సుబ్బారావు చెన్నూరి చీఫ్ అడ్వైజర్‌గా వ్యవహరించారు.ఈవెంట్ నీడ్జ్ ఎండీ, సీఈఓ జ్యోత్స్న కొంపల్లి ప్రోగ్రాం డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. అన్నమా చార్య సంకీర్తనలకు అంకితమైన ప్రముఖ అంతర్జాతీయ వేదికగా తందనాన'కు ఉన్న విశిష్ట స్థాయిని ఈ కార్యక్రమం మరోసారి ధృవీకరించింది. విజేతలకు అందజేయనున్న స్వర్ణ పతకాలను మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాన్సర్ చేసింది. ఈ కార్యక్రమాన్ని అన్నమాచార్య భావన వాహిని, ఈటీవీ లైఫ్ స్పిరిచువల్ సంయుక్తంగా,తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా), జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సహకారంతో జరిగాయి.



Pujya Sri Sri Chinna Jeeyar Swamy Varu, Presented, at Grand Finals of "TANDANANA – Annamacharya International Music Competition 2025" were held at Annamacharya Bhavana Vahini (ABV), Near HITEX, Hyderabad.

# విద్యుతోపాటు, క్రీడలకూ సమాన ప్రాధాన్యతనివ్వాలి

### - మారేపల్లి సుధాకర్




**మేడ్చల్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు నిబద్ధతతో చదివి క్రమశిక్షణతో మెలిగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని జిహెచ్ఎంసి గుండ్లపోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారేపల్లి సుధాకర్ అన్నారు. మంగళవారం గుండ్ల పోచంపల్లి డివిజన్ లోని బాసురెగడి ప్రాంతంలో ఉన్న సెయింట్ క్లారెట్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలలో భాగంగా విద్యార్థు లకు క్రీడా పోటీలను నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మారేపల్లి సుధాకర్ క్రీడ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మారేపల్లి సుధాకర్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలోనూ ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. క్రీడలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు తోడ్పడతాయని అన్నారు. కార్యక్రమంలో ఫాద రర్ జేమ్స్ బెన్ని, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మహాలింగాపురం గ్రామ నూతన సర్పంచ్ మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి ప్రమాణస్వీకారం...



**శంకర్ పల్లి డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామ నూతన సర్పంచగా మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో జరిగింది. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ అంతారం శ్రీనివాస్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అంతకుముందు గ్రామంలో డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. అందుకు ఉప సర్పంచ్ తో పాటు అన్ని వార్డుల సభ్యులు సహకరించాలని కోరారు. గ్రామ పెద్దలు కూడా గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. పార్టీలకు అతీతంగా మహాలింగాపురం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి, శంకర్ పల్లి పిఎసిఎస్ మాజీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, శంకర్ పల్లి మాజీ ఎంపీపీ మాల చిన్న నరసింహులు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎన్. మాణిక్ రెడ్డి, నాయకులు ఉపేందర్ రెడ్డి, చేకూర్త గోపాల్ రెడ్డి, గ్రామ మాజీ ఎంపీటీసీలు, రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు యువకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పాస్టర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ




**కూకట్ పల్లి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** క్రిస్మస్ నూతన సంవత్సరం సందర్భంగా డి.కిషోర్ ఆధ్వర్యంలో అల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, పీఏసీ చైర్మన్ శేర్లింగం పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాస్టర్లతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, జిల్లా గణేష్, మల్లేష్, నాగరాజు, పాస్టర్లు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని పండగ దుస్తులను పంపిణీ చేసిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో పీస్ టెంపుల్ పాస్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మండల సతీష్ గౌడ్ క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడుతూ వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న కాలంలో ఏసుక్రీస్తు దయవలన అందరూ బాగుండాలని కోరారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా పాస్టర్లకు, పాస్టర్ అమ్మలకు 30 మందికి సొంత నిధులతో దుస్తులను వారికి అందించారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ డేనియల్, ప్రకాష్, సునీల్, పాస్టర్ జాన్ పాల్, శశి, రహిమా, వేణు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జన్ను సాయి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జన్ను సాయి శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని కలిసి ఆశీర్వాదం తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఎర్రబెల్లి సతీష్ రావు, సీనియర్ యూత్ అధ్యక్షుడు పాతూరి గోపి, నియోజకవర్గ యస్ సి సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, కె పి హెచ్ బి డివిజన్ ప్రధాన కార్యదర్శి గొర్తి రాజేష్ రాయ్, సతీష్ గుప్తా, సముద్రాల శ్రీకాంత్, పవన్, సందీప్ వర్మ, సత్యనారాయణ రెడ్డి, రవి వర్మ, విశ్వనాథ్, కృష్ణ, ఆనంద్,తదితరులు పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనం నడిపిన 8 మందికి జైలు శిక్ష



**మేడ్చల్, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు కఠిన తరం చేస్తున్నారు. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాజాగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఎనిమిది మందికి మేడ్చల్ ఏడవ ఎంఎం ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి మంగళవారం జైలు శిక్షను విధిస్తూ తీర్పునివ్వగా, మరో పదిమంది మద్యం సేవించి వాహనం నడుపు పట్టుబడిన వారికి సోషల్ సర్వీస్ లో భాగంగా ట్రాఫిక్ డ్యూటీని విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మధుసూదన్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనంతో రోడ్డెక్కితే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం పూట మంచు కురిస్తే వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ మధుసూదన్ సూచించారు.

### కుల మతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడంలో

# ఎల్లప్పుడూ ముందుంటా

### - కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** క్రిస్టియన్ ప్రజలకు ఎవరైనా ఎలాంటి ఆపద ఉన్న అండగా ఉంటానని పార్టీలకు అతీతంగా వారికి కావలసిన సేవలు అందించడంలో ముందుంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు కూకట్ పల్లి నియోజకవర్గం లో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కూకట్ పల్లి శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్లో నియోజకవర్గంలోని క్రిస్టియన్ మహిళలు పాస్టర్లతో కలిపి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్టియన్ మతస్థులకు బట్టలను పంపిణీ చేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్రిస్మస్ వేడుకలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ సందర్భంగా నియోజకవర్గంలోని క్రిస్టియన్ ప్రజలకు భోజనాలను పెట్టి బట్టల పంపిణీ చేయడం ఆనవాయితీగా చేస్తున్నాం. కెసిఆర్ ప్రభుత్వం హయాంలో కులాలకు మతాలకు అతీతంగా ప్రతి మతానికి వాళ్ళ ముఖ్యమైన పండుగలకు బట్టల పంపిణీ చేసేవాళ్లం, అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ రెండు సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క పండక్కు కూడా బట్టలు పంపిణీ చేయలేదని అన్నారు. పార్టీలకు అతీతంగా ఫాస్టర్ లందరూ సెమీ క్రిస్మస్ వేడుకలకు వస్తుంటే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, ఎవరు ఎలాంటి ఇబ్బందులు పెట్టిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని అన్నారు. నియోజకవర్గంలోని కెపిహెచ్బి కాలనీలో హిందువులకు, ముస్లింలకు, క్రిస్టియన్లకు గ్రేవీ యార్డులను ఏర్పాటు చేశామని భవిష్యత్తులో వారికి సేవలు అందించడంలో తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, సతీష్ గౌడ్, మహేశ్వరి శ్రీహరి, శిరీష బాబురావు, సబిహ గౌసుద్దీన్, తూము శ్రావణ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇమ్మానుయేల్ ఏమ్.బి. చర్చ్ లో క్రిస్మస్ శోభ

### - ఘనంగా 'యూత్-క్రిస్మస్' వేడుకలు



**బాలానగర్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :**యేసుక్రీస్తు జననం సందర్భంగా ప్రపంచమంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని, సనత్ నగర్ డివిజన్ ఇమ్మానుయేల్ ఏమ్.బి. చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'యూత్-క్రిస్మస్' వేడుకలు సోమవారం సాయంత్రం అంబరాన్నంటాయి. చర్చ్ యూత్ ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు లిటిల్ బ్లెస్సింగ్ చిల్డ్రన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు ఏమ్.జె. పరంజ్యోతి ముఖ్య అతిథిగా హాజరై వాక్యోపదేశం చేశారు. క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఆయన ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ స్ఫూర్తిని, యేసుక్రీస్తు నిస్వార్థమైన ప్రేమ సందేశాన్ని వివరిస్తూ సభలో పాల్గొన్న వారందరికీ అమూల్యమైన సందేశాన్ని అందించారు. యూత్ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, క్విజ్ పోటీలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ థీమ్‌తో యవ్వనస్థులు సమైక్యంగా ప్రత్యేక క్రిస్మస్ గీతాలను ఆలపించి, ఆకర్షణీయమైన నృత్యాలు చేశారు. ఈ ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా చర్చ్ సభ్యులు, కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని, క్రిస్మస్ ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్లు రేవ్.ఎర్ర శ్రీనివాస్, రేవ్. ఏమ్.జె. క్లెమెంట్, యూత్ ఛైర్మన్ సానిల్, సభ్యులు బన్నీ, అనిల్, జెస్సీ, స్టెల్లా, వసుంధర, అనురాధ, జెస్సికా, షారన్, రెచల్, క్రిస్సీ, ఉదయ్, రత్నం, సుమాంజలి, జయంతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కేజీఆర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

### - విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపే లక్ష్యం



**హైదరాబాద్, డిసెంబర్ 23, మంగళవారం (ప్రజాజ్యోతి):** కేజీఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రాంగణంలో 2025%-%26 విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందిన ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఫ్రెషర్స్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ డా. కె. గోవింద రెడ్డి నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఫార్మసీ విద్యను నిబద్ధతతో అభ్యసిస్తూ, ఫార్మా పరిశ్రమలో ఉన్న విస్తృత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతిభతో పాటు క్రమశిక్షణను అలవర్చుకున్న విద్యార్థులకు తాను నిర్వహిస్తున్న ఫార్మసీ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కళాశాల సెక్రటరీ శ్రీ కె. నితిన్ రెడ్డి మాట్లాడుతూ, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన సీనియర్ విద్యార్థులను అభినందించారు. నూతన విద్యార్థులకు అనుకూలమైన, స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించడంలో వారి పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని అన్నారు. డైరెక్టర్ ప్రొఫెసర్ రమణ రావు మాట్లాడుతూ, కళాశాలలో చేరిన విద్యార్థులు భయాందోళనలేని వాతావరణంలో విద్యాభ్యాసం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఫ్రెషర్స్‌కు ఆత్మవిశ్వాసం కలిగేలా సీనియర్లు, అధ్యాపకులు సహకరించాలని సూచించారు. విద్యతో పాటు జీవన నైపుణ్యాలు, స్నేహబంధాలు, కెరీర్ ప్రణాళికలు విద్యార్థి అభివృద్ధికి కీలకమని వివరించారు. కార్యక్రమానికి ముందు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. విజయకుమార్ సభకు స్వాగతం పలికారు. కళాశాల విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు. ఈ వేడుకల్లో ప్రొఫెసర్ ఎస్. విజయలక్ష్మి, డా. ఎన్. శిల్పికతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి.



# నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 23(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ సూరారం లోని నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో క్రిస్మస్ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణం క్రిస్మస్ అలంకరణలతో ప్రత్యేకంగా ముస్తాబై పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన యేసు క్రీస్తు జననం ఆధారంగా రూపొందించిన స్కిట్ ప్రధాన ఆకర్షణగా నిలిచి, ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేసింది. అలాగే విద్యార్థులు స్వయంగా తయారు చేసిన అందమైన క్రిబ్ (యేసు జనన దృశ్యం) అందరి ప్రశంసలు పొందుతూ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చింది..ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.వై. రాజేశ్ కుమార్ మాట్లాడుతూ, "క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, దయ, త్యాగ భావాలను మనకు బోధిస్తుంది. విద్యార్థులు ఈ విలువలను తమ జీవితాల్లో ఆచరించి సమాజానికి ఆదర్శంగా



నిలవాలి" అని సందేశం ఇచ్చారు..ఈ వేడుకలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఐక్యంగా పాల్గొని క్రిస్మస్ కార్యక్రమాన్ని ఘన విజయంగా మలిచారు.

# భారత్ క్లీన్ ఎనర్జీ మార్పును వేగవంతం చేసే వ్యూహాత్మక భాగస్వామ్యం




**శేరిలింగంపల్లి,డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** ట్రూజన్ సోలార్ అనే బ్రాండ్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సన్‌టెక్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రముఖ క్రికెటర్, ప్రపంచ క్రీడా దిగ్గజం, దాత శ్రీ సచిన్ టెండూల్కర్ తో వ్యూహాత్మక పెట్టుబడి దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని ఇవాళ ప్రకటించింది.ఈ కీలక భాగస్వామ్యం, ట్రూజన్ సోలార్ అభివృద్ధి ప్రయాణంలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తూ,2030 నాటికి భారతదేశంలోని అగ్ర మూడు సౌర విద్యుత్ నిర్మాణ సంస్థలలో ఒకటిగా అవతరించాలనే సంస్థ లక్ష్యాన్ని మరింత బలపరుస్తోం ది. విశ్వాసం, నాణ్యత,జాతీయ గర్వానికి ప్రతీకగా నిలిచిన సచిన్ టెండూల్కర్ గారితో అనుబంధం,ట్రూజన్ సోలార్ బ్రాండ్ విశ్వసనీయతను గణనీయంగా పెంచి, దేశవ్యాప్తంగా నిజమైన క్లీన్ ఎనర్జీ సంస్థగా మారే దిశగా దాని ప్రయాణాన్ని వేగవంతం చేస్తోంది.ఈ వ్యూహాత్మక పెట్టుబడి ద్వారా,ట్రూజన్ సోలార్ తన తదుపరి విస్తరణ దశకు మద్దతు లభించనుంది. అమలు సామర్థ్యాల విస్తరణ, ఆపరేషనల్ మౌలిక వసతులను లోతుగా అభివృద్ధి చేయడం,అలాగే సోలార్ విలువ శ్రేణి అంతటా డెలివరీ సామర్థ్యాన్ని మరింత పటిష్టం చేయడంలో ఈ భాగస్వామ్యం కీలకంగా నిలవనుంది.ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్,ఛత్తీస్‌గఢ్,కర్ణాటక రాష్ట్రాల్లో బలమైన ఉనికిని కలిగిన సంస్థ, ఉత్తరప్రదేశ్, తమిళనాడు,ఒడిశా,కేరళ వంటి అధిక అవకాశాలున్న మార్కె ట్లలో దూకుడుగా విస్తరించనుంది.ఈ భాగస్వామ్యంపై స్పందిస్తూ, ట్రూజన్ సోలార్ వ్యవస్థాపకులు,మేనేజింగ్ డైరెక్టర్ చరుగుండ్ల భవాని సురేష్ మాట్లాడుతూ... సచిన్ టెండూల్కర్ తో మా అనుబంధం ఒక సాధారణ పెట్టుబడికి మించినది. ఇది మా విలువలు,గవర్నెన్స్ ప్రమాణాలు మరియు దీర్ఘకాలిక దృష్టిపై లభించిన విశ్వసనీయమైన ముద్ర.ట్రూజన్ సోలార్‌పై ఆయన చూపిన నమ్మకం, విశ్వసనీయమైన, విస్తరించగలిగే భవిష్యత్‌కు సిద్ధమైన సోలార్ సంస్థను నిర్మించాలన్న మా కట్టుబాటును మరింత బలపరుస్తోంది.కలిసి, భారత్ అంతటా గృహాలు, వ్యాపార సంస్థలు,పరిశ్రమల కోసం క్లీన్ ఎనర్జీని ప్రధాన,బాధ్యతాయుతమైన ఎంపికగా మార్చడమే మా లక్ష్యం అని తెలిపారు.ట్రూజన్ సోలార్,రెసిడెన్షియల్, కమర్షియల్ %ఒ% ఇండస్ట్రియల్, అలాగే భారీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ, అభివృద్ధి జీవనచక్రం మొత్తం మీద పూర్తి యాజమాన్యంతో ఎండ్-టు-ఎండ్ సోలార్ పరిష్కారాలను అందిస్తోంది. యుటిలిటీ-స్కేల్ ఈ పీస్ ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్, పీఎం-కుసుము వ్యవసాయ సోలార్ కార్యక్రమాలు, ఇండస్ట్రియల్ సిఎస్ జి ప్రాజెక్టులు,అలాగే సమగ్ర ఆపరేషన్స్ %ఒ% మెయింటెనెన్స్ సేవలు సంస్థ సమగ్ర సామర్థ్యాలలో భాగంగా ఉన్నాయి.బలమైన పనుల అమలు అనుభవం, వినియోగదారుడే కేంద్రంగా ఉన్న దృక్పథం, అలాగే దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఉనికితో, ట్రూజన్ సోలార్ నాణ్యత,విశ్వసనీయత మరియు దీర్ఘకాలిక ప్రయోజనాలను కేంద్రంగా చేసుకున్న ప్రత్యేకమైన సౌర శక్తి వేదికను నిర్మిస్తోంది .సచిన్ టెండూల్కర్ తో భాగస్వామ్యం,భాగస్వామ్య వర్గాల్లో నమ్మకాన్ని మరింత బలపరచి,వ్యూహాత్మక సహకారాలకు మార్గం సుగమం చేస్తూ,వేగంగా మారుతున్న భారత పునరుత్పాదక శక్తి రంగంలో సంస్థ నాయకత్వ స్థానాన్ని మరింత దృఢం చేస్తుందని అంచనా వేయబడుతోంది.

# హఫీజ్ పేట్ సాయినగర్ లోని అంగన్వాడీ కేంద్రం నూతన భవనం నిర్మాణం చేయాలి

## - కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ లోని రంగారెడ్డి జిల్లా సి డి పి ఓ జ్యోతి ని కలిసి, హఫీజ్ పేట్ డివిజన్,సాయి నగర్ బస్తీ లోనీ అంగన్వాడీ కేంద్రం ఉన్న స్థలంలో ప్రహరీ గోడ తో నూతన భవనం నిర్మాణం చేయాలి అని వినతిపత్రం ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ....సాయినగర్ బస్తీలో అంగన్వాడీ కేంద్రంను రంగారెడ్డి జిల్లా సిడిపిఓ జ్యోతి తప్పక సందర్శించి, కిర్బీ షీట్లతో రూమ్ ఏర్పాటు చేసి రూములో కరెంట్ వసతి లేక,వాష్ రూమ్ లేక,చిన్న పిల్లలు ఇబ్బంది పడుతున్నారు, మరియు అంగన్వాడీ కేంద్రం ముందర మస్కా కుంట చెరువు ఉండడం,ప్రహరీ గోడ లేక పోవడం ప్రమాదకరంగా ఉన్నది,అక్కడ కనీస వసతులు లేక చాలా ఇబ్బందిగా ఉంటున్నారు, కావున అంగన్వాడీ కేంద్రం ఉన్న స్థలాన్ని ప్రభుత్వం ప్రహరీ గోడతో నూతన భవనం నిర్మించాలని,స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలి అని కోరడం జరిగింది,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి,బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి



జగన్ గౌడ్, డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, బీజేపీ నాయకులు కార్తీక్,లోకేష్ , మరియు ఇతరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ లో స్వచ్ఛభారత్ స్వచ్ఛ సర్వేక్షన్




**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ గుంటూరు రోడ్డు లోని సులబ్ కాంప్లెక్స్ వద్ద జిహెచ్ఎంసి సిబ్బంది స్వచ్ఛ భారత్ మిషన్ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సులబ్ కాంప్లెక్స్ ల ముం దు ముగ్గులు వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన,వ్యర్థాలను  నియంత్రించడం పారిశుద్యాన్ని ప్రోత్సహించడం ద్వారా క్లీన్ ఇండియా సాధించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జవాన్ శ్రీనివాసరావు,ఎస్ ఎఫ్ ఏ రాకేష్,ఎస్ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ అమ్మవారి 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు

## - నాభిశిల (బొడ్డురాయి) ఘనంగా బోనాలు
## - బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్



**కూకట్ పల్లి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పోచమ్మ దేవాలయంలో మంగళవారం అమ్మవారి 28వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బొడ్డురాయి బోనాలు నిర్వహిస్తున్నట్టు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, అలంకార, కుంకుమ అర్చన, హారతి, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా మంగళవారం దుర్గా హెూమం, సువాసిని పూజ, లలితా సహస్ర నామ పారాయణ, సామూహిక కుంకుమార్చన జరుగుతుందన్న అన్నారు. అనంతరం బొడ్డురాయి, బోనాలు జరిగిన అనంతరం అన్నదానం వితరణ జరిపారు. ఈ నేపథ్యంలో ఫతేనగర్ డివిజన్ ప్రజలు భక్తులు అందరు పూజలలో అధిక సంఖ్య లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని స్థానిక నాయకుడు కంచి మహేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో కంచి స్వామి, కంచి పాండు, మహేష్, కంచి దినేష్, కంచి ప్రశాంత్, మింటు, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ కుమార్ యాదవ్ కలిసిన ఆటో డ్రైవర్ యూనియన్ ఉపాధ్యక్షులు



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆటో డ్రైవర్ల ఉపాధ్యక్షులు దేవ్ రాజ్ జన్మదిన సందర్భంగా సహచర యూనియన్ సభ్యులతో కలిసి మసీద్ బండ లోని స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ని ప్రత్యేకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ప్రతి ఆటో డ్రైవర్ కు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.త్వరలో కార్మిక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.విచ్చేసిన కార్మికులకు భోజనం ఏర్పాటు చేసి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలు ఆటో సంఘాల నాయకులు,ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిదే లక్ష్యంగా పనిచేస్తా ఇరుకుంట తండా గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్



**శంకర్ పల్లి డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మండల పరిధిలోని ఇరుకుంట తండా గ్రామలో ఎంఈఓ అక్బర్ గ్రామ నూతన సర్పంచిగా లక్ష్మణ్ నాయక్ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం డీజే సప్పులతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి కాకర గుట్ట పొన్నగుట్ట ఇరుకుంటా తండాలకు ఎలాంటి విభేదాలు లేకుండా అతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. అందుకు ఉప సర్పంచ్ తో పాటు అన్ని వార్డుల సభ్యులను సహకరించాలని కోరారు. గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి విచ్చేసిన బంధువులకు శ్రేయోభిలాషులకు శంకర్ పల్లి శంకర్పల్లి మండల మాజీ సర్పంచులకు గ్రామ యువకులకు పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శంషాబాద్ లో బంద్ విజయవంతం

**- శంషాబాద్ ను చార్మినార్ జోన్ లో కలపొద్దు**
**- శంషాబాద్ జోన్ గా ఏర్పాటు చేయాలి**
**- స్వచ్ఛందంగా బందులో పాల్గొన్న వ్యాపారస్తులు, విద్యాసంస్థలు**
**- శంషాబాద్ జెఏసి అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ ను ప్రత్యేక జోన్గా ఏర్పాటు చేయాలని శంషాబాద్ జేఏసీ అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. శంషాబాద్ లో చార్మినార్ జోన్ లో కలపడాన్ని నిరసిస్తూ శంషాబాద్ జేఏసీ అఖిలపక్ష ఆధ్వర్యంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జేఏసీ నాయకులు శంషాబాద్ బస్టాండ్ నుండి రాల్లగూడ వరకు వ్యాపార సముదాయాల ను ముగించి బందు చేస్తూ ధర్నాకు దిగారు. శంషాబాద్ బంద్కు వ్యాపార సముదాయ నిర్వాహకులు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంధు ప్రకటించాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ ప్రాంతానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందని ఇక్కడ అన్ని వసతులు ఉన్నాయన్నారు. ఎక్కడి నుంచి అయినా అరగంటలో శంషాబాద్ చేరుకోవడానికి ఔటర్ రింగ్ రోడ్డు, నేషనల్ హైవే ఇలాంటి వస్తువులు ఉన్నాయని అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించ డానికి ప్రభుత్వ భూములు కూడా ఉన్నాయన్నారు. ఇలాంటి ప్రాంతానికి ప్రభుత్వం జిహెచ్ఎంసి జోన్ల ఏర్పాటు జిహెచ్ఎంసి లో విలీనం చేయడం, శంషాబాద్ చార్మినార్ జూన్లో కలపడం వలన తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి శంషాబాద్ ను చార్మినార్ జోన్ లో కలపకుండా ప్రత్యేక జోన్గా ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా శంషాబాద్ లో దాదాపు 80 వేల ఓట్లు ఉన్నాయని ఇన్ని ఓట్లు ఉన్న ప్రాంతంలో కేవలం రెండు డివిజన్ లు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. శంషాబాద్లో మరో రెండు డివిషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శంషాబాద్ జోన్ గా ప్రకటించే వరకు ఈ ఉద్యమం ఆగదు అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జేఏసీ అఖిలపక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు పేదల ఆత్మగౌరవ ప్రతీకలు

**- అర్హులైన ప్రతి నిరుపేదకు తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తాం**
**-మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్**

**శామీర్ పేట్, డిసెంబర్ 23,(ప్రజాజ్యోతి)** పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోనీ పోతారం లో ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాద పద్మ, మెరా జ్యోతి, కుమ్మరి వీరమణి,లు నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను చేపడుతుందన్నారు. ఇండ్లు రాని నిరుపేదలు నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి నిరుపేదకు తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. పోతారంలో నిర్మాణం దశలో ఉన్న మూడు విడతలలో బెస్మెంట్, గోడలు, స్లాబులు నిర్మించిన లబ్ధిదారులకు 4లక్షల చొప్పున బిల్లులు అందడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,



మాజీ ఎంపీటీసీ అఖిలేష్, తూమ్ వేణుగోపాలంరావు,బండి జగన్నాథం,మాజీ ఎంపీటీసీ వెంకటేష్, జెర్రిపోతుల నర్సింలు, రాజేంద్ర ప్రసాద్ గౌడ్ ,గుర్రం బసవ రెడ్డి, , శ్రీకాంత్ గౌడ్,జహింగీర్,శశిధర్ రెడ్డి,ధామోదర్ రెడ్డి,హరిమోహన్ రెడ్డి మధు, మహేష్,ముత్యాలు,ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు అండగా ఉంటూ గ్రామ అభివృద్ధి చేయడమే లక్ష్యం

**ఎన్ డి తండ గ్రామంలో సొంతంగా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తా**
**ఎన్ డి తండ గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన ఎన్ డి తండా గ్రామ సర్పంచ్ అంగోత్ అరుణ గోపాల్ నాయక్**



**మహేశ్వరం, డిసెంబర్ 23,(ప్రజా జ్యోతి)** గ్రామ ప్రజలకు అండగా ఉంటూ గ్రామ అభివృద్ధి చేయడమే లక్ష్యం అని ఎన్ డి తండా గ్రామ సర్పంచ్ అంగోత్ అరుణ గోపాల్ నాయక్ అన్నారు. ఎన్ డి తండా గ్రామ సర్పంచ్ గా అంగోత్ అరుణ గోపాల్ నాయక్ ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ గా రమావత్ సురేఖ సురేష్,వార్డు సభ్యులు గా రామావత్ రాణి భాస్కర్, రామావత్ చందర్, సామ్లా గోవింద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎన్ డి తండా గ్రామ సర్పంచ్ అంగోత్ అరుణ గోపాల్ నాయక్ మాట్లాడుతూ స్థానిక ఇంచార్జి కె ఎల్ ఆర్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఎన్నికల్లో నేను సొంతంగా ఇచ్చిన ఆరు గ్యారంటీ లా హామీలు గ్రామంలో క్రొత్తగా ఇంటి నిర్మాణం చేపడితే నా వంతు సహాయంగా రూ. 30,000 అందిస్తాను,ప్రతి ఆడ బిడ్డ పెళ్ళికి రూ. 25,000 కానుక ందిస్తాను,గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి రూ. 15,000 చేయూత అందిస్తాను, అడపిల్ల పుడితే రూ. 15,000 కానుక అందిస్తాను 2 సం,ల ఇంటి పన్ను నా స్వంత విధులతో చెల్లిస్తాను, మన గ్రామపంచాయితి లోని రెండు తండాలకు బోనాల పండుగ సందర్భంగా ఒక్కోతండాకు రూ. 50,000 అందిస్తా అని అన్నారు. గ్రామంలో పేద ప్రజలకు సమస్య వచ్చిన అండగా ఉంటూ ఆదుకుంటానని అన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున అధిక నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అన్నారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు.

# రెండేళ్లు నిద్రపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చాప పిల్లల పేరుతో డ్రామా

**- రావిర్యాల చెరువు వద్ద నిర్వహించిన చాప పిల్లల పంపిణీ చేసిన**
**- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**మహేశ్వరం,డిసెంబర్ 23,(ప్రజా జ్యోతి)** రెండేళ్లు నిద్రపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చాప పిల్లల పేరుతో డ్రామా చేస్తున్నారని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న తుక్కుగూడ రావిర్యాల చెరువు వద్ద నిర్వహించిన చాప పిల్లల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెరువులో మూడు లక్షల చేప పిల్లలను స్వయంగా నీటిలో వదిలారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయ్యాయి. అయినా చెరువులపై ఆధారపడి జీవించే ముదిరాజులు, మత్స్యకార కుటుంబాల పరిస్థితి ఈ ప్రభుత్వానికి కనిపించలేదా? చిరు వ్యాపారులు, కులవృత్తులపై ఆధారపడి జీవించే వర్గాలను పూర్తిగా విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడిప్పుడే చాప పిల్లల పంపిణీ పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోంది" అని అన్నారు. "చేప పిల్లల పంపిణీ అనేది ఎన్నికల ముందు చేసే కార్యక్రమం కాదు ఇది ప్రభుత్వ బాధ్యత. రెండు సంవత్సరాలు కాలయాపన చేసి, ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న తర్వాత ఇప్పుడు కార్యక్రమాలు నిర్వహించడం పాలనా వైఫల్యానికి నిదర్శనం" అని మండిపడ్డారు. అయితే, ఆలస్యమైనప్పటికైనా చాప



పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం మంచిదే అయినా, ఇకనైనా ప్రభుత్వం నిరంతరం మత్స్యకారుల సంక్షేమంపై దృష్టి పెట్టాలి అని డిమాండ్ చేశారు. చెరువులు, కులవృత్తుల పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా చెరువు కట్టపై జరుగుతున్న సుందరీకరణ అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు అట్టి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మత్స్య శాఖ ఏడి పూర్ణిమ మరియు అధికారులు పలువురు మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎందరి ప్రాణాలు బలి ఇస్తే ...

# ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లు నిర్మిస్తారు

### - అధికారులపై మండిపడ్డ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)** విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణ పనులు ఎక్కడికక్కడ మధ్యలోనే నిలిచిపోవడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి నెలకొంది. ఈ సమస్యకు నిరసనగా హయత్ నగర్ డిపో హెచ్డిఎఫ్సి బ్యాంక్ పరిసర ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో వందలాది కాలనీవాసులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ పనులు మధ్యలోనే నిలిపివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిప డ్డారు. భాగ్యలత నుండి హయత్ నగర్ వరకు ఎక్కడా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లేకపోవడంతో రోడ్డు దాటే సమయంలో అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలే రోడ్డు దాటే క్రమంలో ఓ మెడికల్ విద్యార్థిని మృతి చెందడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. అలాగే రోడ్ విస్తరణ పనుల్లో భాగంగా హయత్ నగర్ సూర్య నగర్ ఆర్టీసీ కాలనీ,ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికీ సర్వీస్ రోడ్లు పూర్తిగా నిర్మించకపోవడం వల్ల వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. సర్వీస్ రోడ్లకు ఆనుకుని ఉన్న కాలనీ రోడ్లకు ఇప్పటివరకు వీటి రోడ్డు లింక్‌లు నిర్మించకపోవడం వల్ల వాహనాలు అకస్మాత్తుగా ప్రధాన రోడ్డుపైకి రావాల్సి వస్తుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా అవసరమైన చోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, సర్వీస్ రోడ్లు, సురక్షిత క్రాసింగ్ సదుపాయాలతో పాటు కాలనీ రోడ్లకు బీటీ లింక్ రోడ్లు కూడా వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇదే విధంగా వర్షాకాలంలో పూర్తిగా ధ్వంసమైన



హయత్ నగర్%-%ఇంజాపూర్ రోడ్డును ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడం వల్ల వాహనదారులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ఆ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ప్రజల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించకపోతే ప్రజలతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి,సామ రంగారెడ్డి,కళ్లెం రవీందర్ రెడ్డి,బండారి భాస్కర్,ఉగాది ఎల్లప్ప,పారంధ మహేష్ వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్తీ పర్యటనలో కాలనీ సమస్యలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

### - బస్తి పర్యటనలో ఎమ్మెల్యే శ్రీ గణేష్
### - కాలనీ, బస్తీ వాసులతో సమావేశమై



**బోయిన్ పల్లి, డిసెంబర్ 23. (ప్రజా జ్యోతి):** బస్తీ పర్యటనలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం వార్డు%-%5 సింహపురి కాలనీ, వార్డు%-%4 ఫిషర్‌పుర ఎరుకల బస్తీలలో అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలు, బస్తీలలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. కాలనీ, బస్తీ వాసులతో సమావేశమై మాట్లాడిన ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రజలకు అవసరమైన కమ్యూనిటీ హాల్, సిమెంట్ రోడ్ల నిర్మాణం, నూతన బోర్‌వెల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్త కరెంట్ పోల్స్ ఏర్పాటు చేయడంతో పాటు రూ. 303 కోట్ల వ్యయంతో చేపట్టబోయే డ్రైనేజీ ప్రాజెక్టులో భాగంగా నాలాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలపై చొరవ చూపుతున్న ఎమ్మెల్యేకు కాలనీ, బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ ఓటు వృధా కానివ్వను. కాలనీలు,





బస్తీలను అన్ని విధాల అభివృద్ధి చేసి మీ ఆదరాభిమానాలు చూరగొంటాను అని అన్నారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దాల నరసింహ, సత్యనారాయణ, మల్లేష్, నాగేందర్ యాదవ్, సంతోష్, ఆనంద్, కిరణ్, బిక్షపతి, విష్ణు, సింహపురి కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ గౌడ్, ఫిషర్‌పుర ఎరుకల బస్తీ ప్రెసిడెంట్ శశి కపూర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ శిల్పారామంలో ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ చేనేత చీరలు మేళ





**శేరిలింగంపల్లి,డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ లోని చేనేత చీరలు ప్రత్యేకంగా మహిళలను ఆకట్టుకుంటున్నవి. పటోళ్లచీరలు, అజరాక్ అద్దకం చీరలు, పెన్ కలంకారీ చీరలు, కాశ్మీరీ చీరలు,బెంగాలీ కాటన్, బందీని చీరలు,పోచంపలి ,కోటం,బనారస్, చికెంకారి, జాంధానీ కాటన్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్ మహిళలను ఆకట్టుకుంటున్నవి. మంగళవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గుజరాత్ నుండి విచ్చేసిన సిద్ధి దమల్ జానపద నృత్యం హనీఫ్ ముబ్బబుల్ మీయవ అలరించింది. పద్మ కళ్యాణ్ ఆధ్వర్యం లో శంభు కింకిణి డాన్స్ ఫెస్టివల్ రెండవ రోజు అస్సాం నుండి విచ్చేసిన డాక్టర్ మోనిష దేవి గోస్వామి తన శిష్య బృందం చే సత్రియా నృత్య ప్రదర్శన అలరించింది. దీప నారాయణన్ శశిధరన్ బృందం ఆధ్యాత్మ రామాయణ కీర్తన నృత్య రూపకాన్ని ప్రదర్శించి మెప్పించారు. పద్మ కళ్యాణ్ కళాకారులను సత్కరించారు.

## చేవెళ్ల మండల బజరంగ్ దళ్ సంయోజక్‌గా కావలి శివ నియామకం



**చేవెళ్ల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలమూరు విభాగ్ బజరంగ్ దళ్ సంయోజక్ గూడెం రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గూడెం రమేష్ మాట్లాడుతూ... బజరంగ్ దళ్ సేవ, సురక్ష, సంస్కార్ అనే భావాలతో ముందుకు సాగుతుందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ, జాతీయ సమైక్యత, యువతలో సాంస్కృతిక విలువల పెంపొంద నలో బజరంగ్ దళ్ కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు. ఆలయాల రక్షణ, గోసంరక్షణ, సేవా కార్యక్రమాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, అలాగే సమాజంలో హిందూ ఐక్యత బలోపేతమే లక్ష్యంగా సంస్థ పని చేస్తోందని వివరించారు. అదేవిధంగా హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను అరి కట్టేందుకు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ప్రతి హిందువుకు ఉందన్నారు. నూతన బజరంగీలను క్రమశిక్షణతో, దేశభక్తి, ధార్మిక చైతన్యంతో తీర్చిదిద్దుతూ.. సమాజ హితం, సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో చేవెళ్ల మండల బజరంగ్ దళ్ సంయోజక్‌గా ధర్మసాగర్ కావాలి శివను నియమించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి శబరిమలై..యాత్ర మహోత్సవ వేడుకలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నాగోల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదురుగా శ్రీ రాముల వారి దేవస్థానంలో సోమవారం బండ్లగూడ సన్నిధానం అయ్యప్ప భక్తుల ఇరుముడి శబరిమలై యాత్ర మహోత్సవం ఘనంగా జరిగింది.అయ్యప్ప భక్తులు వారి కుటుంబ సభ్యులు అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్ప భక్తి గీతనలు ఆలపిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11మంది అయ్యప్ప స్వాములకు సాయినాథ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమల పులిమెడకు బయలుదేరారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు సాయినాథ్, వికేష్, అరుణ్, గడ్డం స్వామి బోయపల్లి ఉమా మహేష్ గౌడ్, కంఠస్వామి నాగరాజు స్వామి, సాయి పవన్, యశ్వంత్, పోతరాజు, దాత్రికా పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం మోండా డివిజన్ పరిధిలోని మారేడుపల్లి డబుల్ బెడ్‌రూమ్ ప్రాంతంలో గల ఎల్లమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ అమ్మవారి కళ్యాణాన్ని తిలకించి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆలయ కమిటీ సభ్యులు రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్రీనాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, అరవింద్ యాదవ్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలికట్ట భవాని మాతకు ప్రత్యేక పూజలు

### - పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**పరిగి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**పరిగి మండలం తొండపల్లి గ్రామ సర్పంచ్ గుర్రంపల్లి కృష్ణయ్య ఎలికట్ట భవాని మాత అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించి గ్రామ ప్రజల సుఖశాంతులు, సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం నాయకులు గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం పట్ల తమ నిబద్ధతను వ్యక్తం చేశారు. గ్రామంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడు తూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగడం అభినందనీయమని పాల్గొన్న నాయకులు తెలిపారు.

# ఇందిరమ్మ క్యాంటీన్లలో రూ 5 రూపాయల కే టిఫిన్

### - పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి,డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ క్యాంటీన్లలో రూ.5 రూపాయల కే రుచికరమైన టిఫిన్ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాధవ నగర్ కాలనీ ( మియాపూర్ చౌరస్తా)లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లో 5.రూపాయలకే ఆల్పాహారం పథకం ను డిసి శశిరేఖ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఏ ఎం ఓ హెచ్ రవి కుమార్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...ఇందిరమ్మ క్యాంటీన్లలో నేటి తో రుచికరమైన టిఫిన్ కూడా అందుబాటులోకి రానుంది అని, పేదవాడు ఉదయం పూట అర్థ ఆకలి తో ఉండకూడదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో ఆల్పాహారం పథకం ప్రవేశపెట్టడం జరిగినది. ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ఇడ్లీ, పూరీ, వడ, ఉప్మా, పొంగల్ వంటి టిఫిన్లను ప్రజలకు అందించనున్నారు అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రభుత్వం పేదవాడి ఆకలి తీర్చడానికి ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అని,ప్రభుత్వం పేదవాడి ఆకలి తీర్చడానికి ఉదయం పూట ఆల్పాహారం,మధ్యాహ్నం భోజనం కేవలం 5 రూపాయలకే చక్కటి రుచికరమైన టిఫిన్,బోజనం అందిస్తుంది.అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ చక్కటి అవకాశం ను చుట్టుపక్కల పరిసర ప్రాంత వాసులు,ప్రయాణికులు, వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.పేదలు ఆకలితో అలమటించొద్దనే ఏకైక ఉద్దేశంతో నగరంలో రాష్ట్ర ప్రభుత్వం మరి కొన్ని ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేశారని.రోజు భోజనాలను ఈ క్యాంటీన్ల ద్వారా పేదలు ఆకలి తీరుస్తాయి అని వీటిని సద్వినియోగ పర్చుకోవలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు కార్యకర్తలు, కాలనీల వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఫొటో, వీడియో గ్రాఫర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి

### -నూతన అధ్యక్షులు మామిళ్ళ సత్యనారాయణ



**శామీర్ పేట్, డిసెంబర్ 23,(ప్రజాజ్యోతి)** ఉమ్మడి శామీర్ పేట్ మండలంలోని ఫోటో, వీడియో గ్రాఫర్ల సమస్యలను పరిష్కరించెందుకు కృషి చేస్తానని ఫోటో, వీడియో గ్రాఫర్ల నూతన అధ్యక్షులు మామిండ్ల సత్యనారాయణ అన్నారు. మంగళవారం అలియాబాద్ లోని సంగీత్ ఫంక్షన్ హాల్లో ఉమ్మడి శామీర్ పేట్ మండల ఫోటో, వీడియో గ్రాఫర్ల నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మామిళ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా కనకాల లక్ష్మణ్, భోగ సురేష్, ప్రధాన కార్యదర్శిగా గుండ్లపల్లి సాయిబాబా గౌడ్, సహాయ కార్యదర్శిగా గుండ్లపల్లి నరసింహ గౌడ్, కోశాధికారిగా కమాటి రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మామిళ్ళ సత్యనారాయణ మాట్లాడుతూ ఫోటో వీడియో గ్రాఫర్ల సమస్య లు పరిష్కరిస్తూనే, వారి హక్కులను సాధించుటకు కృషి చేస్తానని తెలిపారు. జిరాక్స్ షాపుల్లో ఫోటోలను తీస్తున్నారని వాటిని అరికట్టడానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఫోటో గ్రాఫర్ల సమస్యలను పరిష్కరించుటకు ప్రతినెల అమావాస్య నాడు సమావేశం ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు క్యాతం వెంకటేష్, భోగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర మండల డీసీపీ కార్యాలయంలో ట్రాన్స్‌జెండర్ సమాజంతో సమావేశం




**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, డిసెంబర్ 23. (ప్రజా జ్యోతి):** ఉత్తర మండల పరిధిలో నివసిస్తూ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ట్రాన్స్‌జెండర్ వ్యక్తులతో ఉత్తర మండల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. రష్మి పెరుమాల్, ఐపీఎస్ మంగళవారం డీసీపీ నార్త్ జోన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సుమారు 25 మంది ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు హాజరయ్యారు.సమావేశంలో ట్రాన్స్‌జెండర్ సమాజం ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారు డీసీపీ దృష్టికి తీసుకువచ్చారు.సమాజంలో సరైన ఆమోదం లేకపోవడం, ఉపాధి అవకాశాల కొరత, జీవనోపాధి పరిమితులు వంటి అంశాలను వివరించారు. అలాగే వివాహాలు, గృహప్రవేశాలు తదితర శుభకార్యాల్లో ఆశీర్వాదాల పేరుతో అధిక మొత్తాలు డిమాండ్ చేస్తున్నారనే ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై కూడా చర్చ జరిగింది. ఈ కారణంగా ప్రజల్లో భయాందోళనలు నెలకొంటున్నాయని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీసీపీ రష్మి పెరుమాల్ మాట్లాడుతూ, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందాలని, కొత్త వృత్తులు నేర్చుకొని గౌరవప్రదమైన స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. వారి నిజమైన సమస్యలను సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన సంక్షేమ పథకాలు, పునరావాస కార్యక్రమాల ద్వారా సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సమావేశంలో కొందరు ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల స్థానికులు, బయటి వ్యక్తులను గుర్తించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే ట్రాన్స్‌జెండర్ సర్టిఫికెట్లు అందకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడంలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని విన్నవించారు.ఈ అంశాలపై డీసీపీ స్పష్టతనిస్తూ, ఎట్టి పరిస్థితుల్లోనూ బెదిరింపులు లేదా దౌర్జన్యాలకు పాల్పడకూడదని సూచించారు. ఇలాంటి చర్యలు ప్రజల్లో ఉన్న సంప్రదాయ ఆమోదాన్ని దెబ్బతీయడమే కాకుండా చట్టపరమైన చర్యలకు దారి తీస్తాయని హెచ్చరించాం.సమావేశం ముగింపులో ట్రాన్స్‌జెండర్ సమాజంతో నిరంతర సంభాషణ కొనసాగిస్తామని, చట్టబద్ధమైన జీవనోపాధి అవకాశాలను ప్రోత్సహిస్తామని, ప్రజా శాంతిభద్రతలతో పాటు ప్రతి ఒక్కరి గౌరవం, హక్కులను కాపాడతామని పోలీసు శాఖ హామీ ఇచ్చింది.

# ఆదర్శ గ్రామపంచాయతీగా ...
# తీర్చిదిద్దడమే లక్ష్యం

## కుర్మపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ కట్ట మహేష్

### కొలువు దీరిన కుర్మపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం





**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)** కుర్మపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో నిలిచి విజయదుందుభి మోగించిన ఇండిపెండెంట్ అభ్యర్థి కట్ట మహేష్ గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ప్రమాణస్వీకారం చేశారు.తనతో పాటుగా ఉప సర్పంచ్,వార్డు సభ్యులు సైతం ప్రమాణ స్వీకారం చేశారు.దీంతో చాలా కాలం తర్వాత కుర్మపల్లి గ్రామంలో నూతన పాలకమండలితో కొత్త శోభను సంతరించు కుంది.ఈ సందర్భంగా కుర్మపల్లి నూతన సర్పంచ్ కట్ట మహేష్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా ప్రజలు తనకు అప్పగించిన పదవిని బాధ్యతగా స్వీకరిస్తానన్నారు.తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను గ్రామానికి నాయకుడిగా కాకుండా సేవకుడిగా గ్రామాభివృద్ధిలో పాలు పంచుకుంటానన్నారు .గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ తన కుటుంబ సభ్యులేనని ఎవరికి ఏ కష్టం వచ్చిన ఈ నష్టం వాటిల్లిన మీ కష్టసుఖాల్లో తోడుగా ఉంటానన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా కృషి చేస్తానన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా నెరవేర్చుతానన్నారు.గ్రామంలో పాలకవర్గం లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని,గ్రామంలో నెలకొని ఉన్న ప్రతి సమస్య పై తనకు అవగాహన ఉన్నదని, జన్మనిచ్చిన గ్రామానికి సేవ చేసుకునే అదృష్టం అందరికీ దక్కదని అదృష్టాన్ని కల్పించిన గ్రామస్తులకు ఆయన మరోమారు కృతజ్ఞతలు తెలియజేశారు.కుర్మపల్లి గ్రామంలో అన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు.అందరిని సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు.నాడు దేదీప్యమానంగా వెలిగిన తన గ్రామం నేడు పలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతు ందని,తన గ్రామానికి పూర్వవైభవం తీసుకువచ్చేలా తన వంతు కృషి చేస్తానన్నారు.సాగర్ జాతీయ రహదారి విరాట్ నగర్ కాలనీ నుండి కుర్మపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో వాహనదారులు బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,సమస్య పరిష్కారం కోసం తారు రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు,గతంలో సాయి రెడ్డిగూడెం,మోదుగుల మల్లేపల్లి,పీకే మల్లేపల్లి గ్రామంలోని విద్యార్థులు కుర్మపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యనిభ్యసించే వారని,నేడు ఆ మూడు గ్రామా ల విద్యార్థులు కుర్మేడు గ్రామంలోని పాఠశాలకు వెళుతున్నారని ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి కుర్మపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే వారి పిల్లలను చేర్పించేలా చర్యలు తీసుకొని పాఠశాలలో మౌలిక వసతులను కల్పించి నాటి వైభవాన్ని తీసుకువస్తామన్నారు.గ్రామంలో ఉన్న అన్ని పార్టీల రాజకీయ నాయకుల ఇంటి ముందు మాత్రమే వీధి దీపాలు వెలుగుతుండేవని ఆ సంస్కృతికి స్వస్తి చెప్పి రాజకీయాలకతీతంగా ప్రతి ఇంటి ముందు వీధి దీపాలు వెలిగేలా చూస్తామన్నారు.వారానికి ఒకసారి మురికి కాలువలను శుభ్రం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.తాను ఎవరి ఒత్తిళ్లకు లొంగే ప్రసక్తి లేదని తాను జీవితంలో ఎత్తు పల్లాలు చవి చూశాను అన్నారు.మండలంలో కుర్మ పల్లి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన జీవిత లక్ష్యమన్నారు .గ్రామంలోని ప్రజలు ఎవరికైనా ఇబ్బందులు తలెత్తితే నిస్సంకోచంగా తన దృష్టికి తీసుకు వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.సర్పంచ్ కట్ట మహేష్ గతంలోనూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో తనవంతుగా సేవలందించి పలువురి అభినందనలు అందుకున్న విషయం విధితమే.ఆయన ఆశ,ఆకాంక్ష, ఆశయం నెరవేరి ఆయన ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకోవాలని ఆశిద్దాం.

## హిందూ దేవాలయాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : జంపన ప్రతాప్

### -ఆలయ నిర్మాణానికి రూ.51 వేల విరాళం అందజేస్తున్న బిల్డర్ మాల్యాద్రి



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**హిందూ దేవాలయాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సనాతన ధర్మ పరిరక్షణలో ఆలయాల నిర్మాణం కీలక పాత్ర పోషిస్తుందని అల్ ఇండియా కంటోన్మెంట్ బోర్డుల ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు.కంటోన్మెంట్ పరిధిలోని ఆరవ వార్డులో గల బోయిన్‌పల్లి రాయల్ ఎనక్లేవ్‌లో నిర్మాణంలో ఉన్న అయ్యప్ప శబరి తీర్ధ క్షేత్రం ఆలయ ప్రాంగణాన్ని మంగళవారం జంపన ప్రతాప్ ప్రముఖ బిల్డర్ మాల్యాద్రితో కలిసి సందర్శించారు. అయ్యప్ప భక్తుడు గురుస్వామి కపిల్ బారాబరీ ఆధ్వర్యంలో భక్తుల విరాళాలతో ఈ నూతన ఆలయ నిర్మాణం జరుగుతోంది.ఈ ఆలయ ప్రాంగణంలో గత తొమ్మిది సంవత్సరాలుగా అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన భిక్ష నిర్వహిస్తున్నారని, సుమారు 200 మంది అయ్యప్ప స్వాములు ఇక్కడ నిత్యం భిక్ష స్వీకరిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్, మాల్యాద్రి స్వయంభూ అయ్యప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి, అవసరమైన వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాల్యాద్రి తాను అయ్యప్ప భక్తుడినని పేర్కొంటూ ఆలయ నిర్మాణానికి తన వంతుగా రూ.51,000/- విరాళంగా అందజేశారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ హిందూ దేవాలయాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఇది కేవలం నిధులు సమకూర్చడం మాత్రమే కాదు, హిందూ సంప్రదాయాన్ని కాపాడుకునే పవిత్ర బాధ్యత. ప్రజలు విరాళాలు, సేవల ద్వారా ఇందులో పాలుపంచుకోవచ్చు. ముఖ్యంగా శిథిలావస్థకు చేరుకున్న పురాతన ఆలయాల పునరుద్ధరణలో అందరి భాగస్వామ్యం అవసరం. ఇది హిందూ ధర్మాన్ని నిలబెడుతుంది అని అన్నారు.ఇది కేవలం భవనం నిర్మాణం కాదు, దైవంతో మానవ సంబంధాన్ని బలపరిచే పవిత్ర కార్యం. ప్రతి ఒక్కరి భాగస్వామ్యం పుణ్యఫలితాన్ని ఇస్తుంది, మన ప్రాచీన సంప్రదాయాన్ని కాపాడుతుంది అని జంపన ప్రతాప్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి కపిల్ బారాబరీ, శ్రీనివాస్, సంజయ్, విక్కీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన భీమ్ భరత్
- రుద్రారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ లో చేరిక



**చేవెళ్ల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ స్వర్ణలత సతీష్ కుమార్ వీఆర్ఎస్ విలేజ్ యూత్ అధ్యక్షులు కావలి రమేష్ ముదిరాజ్ భీమ్ భరత్ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షుడు టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్ల నరసింహారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేసిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుకలు



**చేవెళ్ల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకలకు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటెడ్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి స్వర్ణలత హెడ్ నర్స్ రేణుక నర్సింగ్ సూపరిండెంటెడ్ పద్మ స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా యాంజాల శశిధర్ రెడ్డి



**శామీర్ పేట్, డిసెంబర్ 23,(ప్రజాజ్యోతి)** యాడారం గ్రామానికి చెందిన యాంజాల శశిధర్ రెడ్డిని అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు మున్సిపాలిటీ అధ్యక్షులు తునికి రమేష్ తెలిపారు.మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ సారధ్యం లో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి కమిటీ ని మంగళవారం ప్రకటించారు.ఈ సందర్భంగా యాంజాల శశిధర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో మున్సిపాలిటీ బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలు టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, మున్సిపాలిటీ అధ్యక్షులు తునికి రమేష్,మున్సిపాలిటీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలియాబాద్ మున్సిపాలిటీలో పార్టీలోని నాయకులు, కార్యకర్తలను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా చేసుకొని పని చేస్తానని అన్నారు.

# సంస్కృతి ఇంటర్నేషనల్ పాఠశాలలో రైతు దినోత్సవ వేడుకలు







**చేవెళ్ల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలో పామెన శివారులోని సంస్కృతి ఇంటర్నేషనల్ పాఠశాలలో మంగళవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతుల ప్రాముఖ్యతను చాటి చెప్పే నాటికలు, పాటలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణాన్ని సంప్రదాయ గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించేలా అలంకరించారు. రైతుల కష్టసుఖాలు, వ్యవసాయ రంగ ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల చైర్మన్ శశి పాల్ రెడ్డి మాట్లాడుతూ..రైతు దేశానికి వెన్నెముక అంటూ వారి సేవలను గౌరవించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రెహానా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాకారం గ్రామ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేస్తాం

## 5వ వార్డు సభ్యులు రాయనోళ్ల ఉపేందర్ యాదవ్ ప్రమాణ స్వీకారం



**మొయినాబాద్ డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి)** గ్రామ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేస్తామని బాకారం జాగీర్ 5వ వార్డు సభ్యులు రాయనోళ్ల ఉపేందర్ అన్నారు, గ్రామ అభివృద్ధినే నా ప్రధాన లక్ష్యంగా, ప్రజల సంక్షేమం నా ప్రధాన బాధ్యతగా భావించి, మొయినాబాద్ మండలం బాకారం గ్రామ 5 వ వార్డు సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొయినాబాద్ మండల్ తహసిల్దార్ గౌతమ్ కుమార్, మరియు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బాకారం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,

# క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

## - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
## - క్రిస్మస్ పండుగ నిర్వహణకు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం





**చేవెళ్ల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):**క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని చర్చి పాస్టర్లకు చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిల నిర్వహణకు మరియు విందు ఏర్పాటుకు ఈ నిధులను విడుదల చేసిందని నియోజకవర్గంలోని క్రిస్టియన్లకు 50 చర్చిలకు గాను నిర్వహణకు 17 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కుల మత ప్రాంత భేదాలు లేకుండా ప్రజలంతా సంతోషంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ఏసుప్రభు చూపిన మార్గంలో పయనించి అహింస పద్ధతిని అవలంబించాలని ఎదుటివారిపై గౌరవభావం కలిగి ఉండాలని ప్రేమానురాగాలను పంచాలని సూచించారు .చేవెళ్ల నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ, తహసిల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, షాబాద్ దర్శన్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఇంటిపై ఏసీబీ దాడులు

## - 12 ప్రత్యేక బృందాలతో ఏసీబీ విస్తృత సోదాలు
## - ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో కిషన్ నాయక్‌పై సోదాలు
## - హైదరాబాద్ సికింద్రాబాద్ సహా ఆరు చోట్ల ఏసీబీ రైడ్స్





**బోయిన్ పల్లి, డిసెంబర్ 23.(ప్రజా జ్యోతి):**మహబూబ్‌నగర్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ కిషన్ నాయక్ ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టా రన్న ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ ఏసీబీ అధికారులు మంగళవారం భారీ ఎత్తున సోదాలు నిర్వహించారు. ఈ మేరకు ఆయనపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు, హైదరాబాద్, సికింద్రాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి తదితర ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు చేపట్టారు.సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లి పరిధిలోని ఆర్.ఆర్ నగర్‌లో ఉన్న కిషన్ నాయక్ నివాసంతో పాటు ఆయనకు చెందిన పలు ఇండ్లు, కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మొత్తం 12 ప్రత్యేక బృందాలతో ఈ సోదాలు కొనసాగుతున్నట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి.ఈ సందర్భంగా ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూమహబూబ్‌నగర్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ కిషన్ నాయక్ పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సోదాలు నిర్వహిస్తున్నాం. మొత్తం 12 బృందాలు వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టాయి. సాయంత్రం వరకు సోదాలు పూర్తి చేసి పూర్తి వివరాలను ప్రెస్ నోట్ ద్వారా వెల్లడిస్తాం అని తెలిపారు.ఇప్పటి వరకు లభించిన ప్రాథమిక సమాచారం ప్రకారం.నిజామాబాద్‌లో లహరి ఇంటర్నేషనల్ హోటల్‌లో పెట్టుబడులు.ఒక కిలోకు పైగా బంగారం.రాయల్ హాక్ ఫర్నిచర్ సంస్థలో పార్ట్‌నర్‌షిప్.మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో 30 ఎకరాలకు పైగా పంట భూములు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించినట్లు సమాచార ంసోదాలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని కీలక వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# అటల్ బిహారీ వాజపేయి జయంతి ,వర్ధంతిని కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించాలి

## - సీఈఓకు వినతిపత్రం సమర్పించిన కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద



**బోయిన్ పల్లి ,డిసెంబర్ 23. (ప్రజా జ్యోతి):**భారతరత్న, మాజీ ప్రధానమంత్రి కీ.శే. అటల్ బిహారీ వాజపేయి జయంతి ,వర్ధంతిని ప్రతి సంవత్సరము సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో అధికారికంగా, శాశ్వతంగా నిర్వహించాలంటూ కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుకా నర్మదా, కంటోన్మెంట్ బోర్డు ముఖ్య కార్యనిర్వాహక అధికారి సీఈఓ అరవింద్ కుమార్ దివేది కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బానుక నర్మద మల్లికార్జున మాట్లాడుతూ, కంటోన్మెంట్ పరిధిలో దేశవ్యాప్తంగా ఎక్కడా లేనివిధంగా భారతరత్న అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని స్థాపించి, దాని పరిసర ప్రాంతాన్ని సుమారు రూ.2 కోట్ల వ్యయంతో సుందరీకరించి అటల్ బిహారీ వాజపేయి పార్క్ గా అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.అలాగే ఇటీవల ఈ విగ్రహాన్న రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ చేతుల మీదుగా అత్యంత ఘనంగా ఆవిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు.దేశానికి అపార సేవలందించిన అటల్ బిహారీ వాజపేయి సేవలను స్మరించుకుంటూ, ఆయన జయంతి, వర్ధంతి దినాలను ప్రతి సంవత్సరం కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించేందుకు కంటోన్మెంట్ బోర్డు సాధారణ సమావేశంలో ప్రత్యేక రిజల్యూషన్‌ను ఆమోదించి, శాశ్వతంగా అమలు చేయాలని ఆమె కోరారు. ఈ దిశగా తగిన నిర్ణయం తీసుకొని అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్‌పల్లిలో బజరంగ్ దళ్ వాయుపుత్ర జిల్లా ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం

## - బంగ్లాదేశ్ జీహాదీ దాడులను ఖండిస్తూ నినాదాలు చేస్తున్న నాయకులు



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**హిందువులపై బంగ్లాదేశ్‌లో జీహాదీ మూకలు చేస్తున్న దాడులను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ వాయుపుత్ర జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం ఓల్డ్ బోయిన్‌పల్లిలో దిష్టి బొమ్మ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓల్డ్ బోయిన్‌పల్లి మున్సిపల్ కార్యాలయం నుంచి ఓల్డ్ బోయిన్‌పల్లి చౌరస్తా వరకు పాదయాత్రగా దిష్టి బొమ్మను ఊరేగించి, చౌరస్తా వద్ద బంగ్లాదేశ్ జీహాదీ మూకల అరాచకాలను ఖండిస్తూ నినాదాలు చేశారు. అనంతరం దిష్టి బొమ్మను దహనం చేస్తూ తీవ్ర నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్ శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి యోగానంద్ రాజు, జిల్లా సంయోజక్ మల్లికార్జున్, జై శ్రీరాం శేఖర్, జిల్లా బలోపాసన ప్రముఖ్ ప్రవీణ్, బాలానగర్ ప్రకాండ సంయోజక్ రణ్వీత్, ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రకాండ విద్యార్థి, ప్రకాండ బలోపాసన ప్రముఖ్ శైలేష్, ప్రముఖ్ లోకేష్ పాల్గొన్నారు. అలాగే బజరంగ్ దళ్ కార్యకర్తలు సంతోష్, ప్రమోద్, నర్సింగ్, నర్సింహ, వెంకటేష్, సాయి ప్రసాద్, రాజేష్, సతీష్ కుమార్, నవీన్, విష్ణు జీ, మాతృశక్తి మాధురి , బీజేపీ నాయకులు వరుణ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేవెళ్ల నుంచి తిరుపతికి పాదయాత్ర

## - సంఘీభావం తెలిపిన చేవెళ్ల గ్రామస్తులు



**చేవెళ్ల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):**సమాజ హితం ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ చేవెళ్ల వాస్తవ్యులు కనకమామిడి తిరుపతిరెడ్డి, ఎన్ను శివశంకర్ రెడ్డి, బార్ల కిష్టయ్య పైండ్ల వెంకటరెడ్డి పాటి విక్రం రెడ్డి పూలపల్లి సంజీవరెడ్డి మున్నూరు కాపు దామోదర్ భోజిరెడ్డి మర్పల్లి సాయికుమార్ రెడ్డి మల్లెల శ్రీకాంత్ రెడ్డి మాల్గారి ప్రతాపరెడ్డి నామ అరుణ్ కుమార్, మల్లనోళ్ళ ప్రవీణ్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి చేవెళ్ల నుండి తిరుపతి వరకు పాదయాత్ర చేపట్టారు. మంగళవారం షాబాద్ మండలం కుర్వగూడ వద్ద చేవెళ్లకు చెందిన పొట్ట దయాకర్ ఉష గొని అనిల్ కుమార్ యాదవ్ కాసుల పవన్ గౌడ్ కాసుల నవీన్ గౌడ్ పిసరి రఘువర్ధన్ రెడ్డి కలిసి సంఘీభావం తెలిపారు. పాదయాత్ర విజయవంతంగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.

# రైతు దేశానికి వెన్నెముక

## - సత్యసాయి గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపల్ అరుణ్ మోనీ

## - శ్రీ సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు



**చేవెళ్ల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):**దేశానికి రైతే వెన్నెముకని సత్యసాయి గ్రామర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ అరుణ్ మోని అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో శ్రీ సత్య సాయి గ్రామర్ హైస్కూల్లో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశానికి అన్నదాతల యొక్క కృషిని వివరిస్తూ రైతుల వేషధారణతో విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అరుణ్ మోని మాట్లాడుతూ... భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతు అని అన్నారు. రైతు హక్కుల పోరాట యోధుడు దేశ ఐదవ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా జరుపుకునే ఈ కిసాన్ దివాస్ సందర్భంగా దేశాన్ని పోషించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్న రైతులకు రుణపడి ఉండాలన్నారు. అనంతరం రైతుల యొక్క గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు సమాజంలో రైతు పాత్ర మరియు దేశవ్యాప్తంగా రైతులు చేసే అపారమైన కృషి త్యాగాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ పల్స మహేష్ గౌడ్

## గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం



**మహేశ్వరం, డిసెంబర్ 23,(ప్రజా జ్యోతి)**మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన పల్స మహేష్ గౌడ్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని గుమ్మడివెల్లి సర్పంచ్ పల్స మహేష్ గౌడ్ తోపాటు గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గుమ్మడివెల్లి నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజా సంక్షేమ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలోంసర్పంచ్ పల్స మహేష్ గౌడ్, ఉప సర్పంచ్ సభావాత్ మౌనిక సంతోష్, వార్డు సభ్యులు ఉండేలా తిరుమలేష్, గౌని మహేందర్, పల్స ప్రమీల కామాటి యాదయ్య సీనియర్ నాయకులు పల్స జగన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఏకుల మహేందర్, నర్సింహా యాదవ్, మహేందర్ కిరణ్ సాధనాథ్ శ్రవణ్, వంశీ, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు జీవనాధారమైన చెరువులను కాపాడుకుందాం

## - చేపలు ఆరోగ్యానికి మంచిది

## - చెరువులను కాలుష్యం కానీవ్వోద్దు మత్స్య సంపదను కాపాడుదాం

## - రావిర్యాల తటాకంలో చేప పిల్లలు వదిలిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి





**మహేశ్వరం,డిసెంబర్ 23, (ప్రజా జ్యోతి)**గ్రామాలకు జీవనాధారమైన చెరువులను కాపాడుకుందామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిర్యాల పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ మాంసాహారంలో చేపలే ఎక్కువ ఆరోగ్యకరమని భోజన ప్రియులకు చెప్పారు. మత్స్య సంపదపై ఆధారపడిన కుటుంబాలను ఆదుకునేందు కు సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కిచ్చెన్న అన్నారు. చెరువులు, కుంటలు కలుషితం కాకుండా ప్రభుత్వంతో పాటు ప్రతీ పౌరుడు బాధ్యత తీసుకోవాలని లక్ష్మారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం

## - పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత నేత్ర వైద్య శిబిరం వివరాలు

**బోయిన్‌పల్లి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత కంటి అద్దాలు మరియు నేత్ర వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం డిసెంబర్ 26, (శుక్రవారం) ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఓల్డ్ బోయిన్‌పల్లి మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెంబర్%-%2లో గల సదాశివ స్కూల్, పోచమ్మ ఆలయం సమీపంలో నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు, నేత్ర వైద్యుల సలహాలు అందించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలు అందజేయనున్నట్లు తెలిపారు. పుష్పగిరి కంటి ఆసుపత్రి అనుభవజ్ఞులైన వైద్యులచే ఈ సేవలు అందించబడతాయని పేర్కొన్నారు. ముఖ్య గమనిక:కంటి పరీక్షలో అద్దాలు సూచించిన వారికి డిసెంబర్ 31, (బుధవారం) ఉదయం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో ఉచిత కంటి అద్దాలు అందజేయబడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని ఓల్డ్ బోయిన్‌పల్లి, మారేడుపల్లి, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన నంబర్లు:మల్లేష్ యాదవ్ : 9000066337,శేఖర్ యాదవ్ : 9701612299,బుర్రి యాదగిరి : 9949593983.

# మతసామరస్యంతోనే సమాజ ప్రగతి

**- జిల్లా పోలీస్ కార్యాలయం క్రిస్మస్ వేడుకలలో**

**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**




**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీస్



అధికారులు, సిబ్బంది, క్రైస్తవ మత పెద్దలతో కలిసి ఎస్పీ క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, కరుణకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అన్ని మతాలు సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఒక కుటుంబంలాంటిదని, అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ జరుపుకోవడం వల్ల సిబ్బందిలో పని ఒత్తిడి తగ్గి, మానసిక ఉల్లాసం పెరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలందరూ మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవెరెండ్ పవన్, జాన్ గార్లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి జిల్లా పోలీసుల సంక్షేమం, శాంతి కోసం ప్రార్థించారు. ఈ వేడుకల్లో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డిటీసీ డీఎస్పీలు శ్రీనివాసులు, జానయ్య, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఓ ఖజా మొహినోద్దీన్, సీఐలు, ఆర్ఐలు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విభాగాల సమన్వయంతోనే మెరుగైన ఫలితాలు

**- సహెూద్యోగులు ఒకే కుటుంబంలా పనిచేయాలి**

**- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో (డిపిఓ) పనిచేస్తున్న వివిధ విభాగాల పోలీస్ అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ప్రతి విభాగం పనితీరును, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను ఆమె సమీక్షించారు. సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రతి అధికారి సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. కార్యాలయానికి వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. విభాగాల మధ్య సమన్వయం ఉన్నప్పుడే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని, సహెూద్యోగులందరూ ఒకే కుటుంబంలా కలిసి పనిచేయాలని సూచించారు. నిరంతరం విధుల్లో ఉండే సిబ్బంది మానసిక ఒత్తిడికి లోనుకాకుండా పనిని ప్రణాళికాబద్ధంగా విభజించుకోవాలని తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ విధుల్లో పారదర్శకత పెంచాలని




పిలుపునిచ్చారు. ఉత్సాహభరితమైన, ఒత్తిడి లేని వాతావరణంలో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డీసీఆర్బీ డీఎస్పీ జానయ్య, ఏఓ ఖాజా మోహినోద్దీన్, ఆర్ఐ డేవిడ్ విజయ్ కుమార్, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

**- తెలంగాణ ఉద్యమకారులు బల్ రాజ్ నాయక్.**

**- ప్రజానాయకుడు డాక్టర్ మెతుకు ఆనంద్.**

**ధారూర్ డిసెంబర్ 23(ప్రజా జ్యోతి)** బీజేపీ సర్పంచ్ ల సన్మాన కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కోర్డినేట్ వద్ద నందు మాట్లాడుతూ...బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి పైన వ్యక్తి గత విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నమనితెలంగాణ ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ రాజ్ నాయక్ అన్నారు.డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ ఎమ్మెల్యే ఉన్నపుడు ధారూర్ మండలంలో అధిక స్థానాలో సర్పంచ్ లను గెలిపించిన ఘనత మాజీ ఎమ్మెల్యే ఆనంద్ గారిది అని అన్నారు. అదే విదంగా గ్రామాలలో మీతో నేను కార్యక్రమం చేపట్టి వికారాబాద్ నియోజకవర్గం లోని అని గ్రామాలు తిరిగి ప్రజా సమస్యలను ఇక్కడికక్కడ పరిష్కరించిన ప్రజా నాయకులు ఆనంద్ అని అలాంటి నాయకుడిపైన ఒక పార్టీలో వుంటూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్.హరీష్ రావ్ వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆనంద్ ను పదవి నుండి తొలగించాలి అని చెప్పడానికి మీరు ఎవరు...? అని ప్రశ్నించారు.మీ పార్టీ జిల్లా అధ్యక్షులను తొలగించినట్ల బిఆర్ఎస్ పార్టీలో అలా



ఉండదని బిఆర్ఎస్ పార్టీ అంటేనే క్రమశిక్షణ కలిగిన పార్టీ అని అన్నారు.అధికారం ఉన్న లేకున్నా ప్రజలకోసం పోరాటం చేసే ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ఇలాంటి పార్టీ పైన కానీ నాయకులపైన విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

## ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- బార్వాద్ గ్రామ సర్పంచ్ ప్రతిభ రమేష్**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):** బార్వాద్ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ప్రతిభ రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేకలు, గొర్రెల పెంప కందారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జూనియ ర్ వెటర్నరీ అధికారి నర్సిములు మాట్లాడుతూ నట్టల నివారణ వల్ల జీవాలు ఆరోగ్య ంగా ఉండటంతో పాటు త్వరగా బరువు పెరుగుతాయని, గొర్రెలకు నాణ్యమైన ఉన్ని, మాంసం లభిస్తాయని తెలిపారు. కోట్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో 23 నుంచి 31వ తేదీ వరకు నట్టల నివారణ మందుల పంపిణీ చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సుబార్డినేట్ రజీయోద్దిన్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్ కొల్లి వెంకటేశం పుట్టినరోజు వేడుకలు.



**ధారూర్ డిసెంబర్ 23( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామ సర్పంచ్ కొల్లి వెంకటేశం పుట్టినరోజు వేడుకలను మంగళవారం నాడు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం శాల్వాతో సర్పంచ్,ఉప సర్పంచ్ మాదారి సంగీత యాదప్ప లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ మాదరి సంగీత యాదగిరి,వార్డు మెంబర్ బేగారీ రవీందర్.ఎల్లప్ప రాజు నాగేష్.జబర్.రాజారత్నం. రామప్ప.సంగప్ప.బిచ్చయ్య. తదితరులు పాల్గొన్నారు.

## బృందావన్ గార్డెన్‌లో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**పరిగి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**పరిగి పట్టణంలోని బృందావన్ గార్డెన్‌లో ప్రభుత్వం తరఫున నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరి గాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మో హన్ రెడ్డి హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి. రామో ్మహన్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. పరిగి నియోజకవ ర్గంలోని క్రైస్తవ సోదరి–సోదరులకు ముం దస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఆ రోగ్యం, శాంతి కలగాలని ఆకాంక్షించార ు.ప్రభ ుత్వం అన్ని మతాల పండుగలను సమా నంగా గౌరవిస్తూ నిర్వహిస్తోందని, ఇలాం టి వేడుకలు సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తాయని ఆయన తెలిపా రు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అది కారులు, క్రైస్తవ సంఘ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.